OVERLAKE MEDICAL CENTER    OVERLAKE MEDICAL CLINICS

ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడానికి ఓవర్‌లేక్ మెడికల్ సెంటర్‌ని మీ ప్రొవైడర్‌గా ఎంచుకున్నందుకుధన్యవాదాలు. మీరు సేవల కొరకు రిజిస్టర్ చేసుకున్న సమయం నుంచి మీ పేషెంట్ అకౌంట్ పరిష్కరించబడేంత వరకు కూడా సాధ్యమైనంత వరకు మీరు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించాలని మేం కోరుకుంటున్నాం. వైద్య సంరక్షణ సేవలు అందుకోవడం కోసం ఉండే ఆర్థిక ఇబ్బందులను మేం గుర్తించాం మరియు మీకు సహాయపడే కార్యక్రమాలను మేం అందిస్తున్నామనే విషయాన్ని మీరు తెలుసుకోవాలని మేం కోరుకుంటున్నాం. మా కార్యక్రమాల గురించి మీకుండే ఏదైనా ప్రశ్నలకు సంతోషంగా సమాధానం చెప్పడానికి మేం ఫైనాన్షియల్ కౌన్సిలర్‌లను నియమించాం మరియు మీ కొరకు అత్యుత్తమ కార్యక్రమానికి మీరు అప్లై చేయడంలో వీరు సహాయపడతారు.

## సక్రమ చెల్లింపు డిస్కౌంట్ కార్యక్రమాలు

ఈ కార్యక్రమం కేవలం వైద్యపరంగా అవసరమైన సేవల కొరకు మాత్రమే లభ్యం అవుతుంది, ఎలాంటి బీమా కవరేజీ ఉండదు.  మెడికల్ ఇన్స్యూరెన్స్ కార్యక్రమం కింద అర్హులైన రోగులకు కూడా ఈ కార్యక్రమం వర్తిస్తుంది, అయితే, తమ బెనిఫిట్‌లను లిమిట్‌ని గరిష్టంగా వినియోగించుకోవడం వల్ల ఎలాంటి బీమా కవరేజీ లేకుండా ఉండాలి. మొదటి బిల్లింగ్ స్టేట్‌మెంట్ తేదీ నుంచి 30 రోజుల్లోగా ఓవర్‌లేక్ మెడికల్ సెంటర్ మరియు/లేదా ఓవర్‌లేక్ మెడికల్ క్లినిక్స్‌కు పూర్తి బ్యాలెన్స్ చెల్లించడం ద్వారా మొత్తం అకౌంట్ ఛార్జీల నుంచి రోగికి 30% డిస్కౌంట్ మంజూరు చేయబడుతుంది.  డిస్కౌంట్ అందుకోవడానికి ఏర్పాట్లు చేయడానికి దయచేసి 425.688.5655 వద్ద ఫైనాన్షియల్ కౌన్సిలర్‌ని సంప్రదించండి లేదా 425.688.5299కు కాల్ చేయండి.

## పొడిగించబడ్డ పేమెంట్ ప్లాన్ ప్రోగ్రామ్‌లు

వడ్డీలేని పేమెంట్ ప్లాన్‌ని రూపొందించడంలో మీతో కలిసి మేం సంతోషంగా పనిచేస్తాం. వాస్తవ నెలవారీ పేమెంట్ మరియు కాంట్రాక్ట్ యొక్క అవధి, మీ బకాయి బ్యాలెన్స్ మీద ఆధారపడి ఉంటుంది. అన్ని పేమెంట్ ప్లాన్‌లకు కాంట్రాక్టెడ్ షెడ్యూల్ మరియు ఓవర్‌లేక్ యొక్క ఫైనాన్షియల్ కౌన్సిలర్‌ల ద్వారా రూపొందించబడ్డ అమౌంట్ దాని ఆధారంగా నెలవారీ చెల్లింపులు జరపాలి. పేమెంట్ ప్లాన్‌లకు సంబంధించిన ప్రశ్నలకు దయచేసి, 425.688.5299కు కాల్ చేయండి.

## ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కార్యక్రమం

ఈ కార్యక్రమం బీమా చెల్లింపులు జరిపిన తరువాత మీ క్లెయిం యొక్క రోగి బాధ్యత వహించే భాగానికి లేదా బీమా ప్రయోజనాలు లేనప్పుడు ఆర్థిక సాయం అందించడానికి ఈ ప్రోగ్రామ్ లభ్యం అవుతుంది. సర్వీస్ అందించే సమయంలో మీ నిర్దిష్ట ఆర్థిక పరిస్థితిని బట్టి, మీరు మీ ఖాతాపై బకాయి మొత్తంలో 65 % నుంచి 100% డిస్కాంట్‌కు మీరు అర్హులు కావొచ్చు. ఈ డిస్కాంట్ మొత్తం అనేది మీ బ్యాలెన్స్ మొత్తానికి సంబంధించి ఫెడరల్ ప్రావర్టీ గైడ్‌లైన్స్ యొక్క శాతం వలే మీ ఆదాయంపై ఆగంతుకంగా టుంది. ఈ కార్యక్రమానికి అప్లై చేయడం కొరకు, సర్వీస్‌లు అందించిన తరువాత మరియు/లేదా మీ ఫైనాన్షియల్ బాధ్యతను మీరు తెలుసుకున్న వెంటనే ఫైనాన్షియల్ అసిస్టెన్స్ అప్లికేషన్‌ని మీరు అభ్యర్థించాలి మరియు పూర్తి చేయాలి. మీ ఆదాయం గురించిన నిర్దిష్ట సమాచారాన్ని మీరు అప్లికేషన్‌లో పొందుపరచాల్సి ఉంటుంది మరియు అప్లికేషన్ ప్రాసెస్ చేసే సమయంలో ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన క్రెడిట్ చెక్( మీ క్రెడిట్ రేటింగ్‌పై ప్రభావం చూపించదు)రన్ చేసే హక్కు ఓవర్‌లేక్ హాస్పిటల్ అసోసియేషన్‌కు దఖలు పడి ఉంటుంది. ఈ కార్యక్రమం గురించి మరింత సవిస్తర వివరణ కొరకు లేదా ఒక అప్లికేషన్ కోరడం కొరకు దయచేసి 425.688.5299 కు కాల్ చేయండి. DSHSలు, తృతీయ పక్ష లయబిలిటీ కేసులు( ఉదా: ఆటో లేదా ఇతర ప్రమాద కవరేజీ) సహా
అన్ని ఇతర చెల్లింపు ఆప్షన్‌లు అందుకున్న తరువాత మాత్రమే ఫైనాన్షియల్ అసిస్టెన్స్ లభ్యం అవుతుంది.